www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:2 SUNDAY ,MAY 10,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 2 ఆదివారం 10 మే 2026 పేజీలు :8 వెల: 4/-

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళల పై మంత్రి పొంగులేటి ఆదేశం



హంసకలం వార్త మే 09

తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు.

- మిగతా2లో

# పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

హంసకలం వార్త మే 09

ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ

- మిగతా2లో



## అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

ధర్మఘంట మే 09

భారత రాజకీయాల పై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానం పై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి

- మిగతా2లో



## బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

ధర్మఘంట మే 09

పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతా లోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసం గా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది.రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం

- మిగతా2లో



## బిజెపి దాడికి నిరసనగా బంద్

హంసకలం వార్త మే 09

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం పై బీజేపీ దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఇచ్చిన బంద్ కొనసాగుతోంది. నగరంలోని వ్యాపార వాణిజ్య సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాయి. బంద్ నేపథ్యంలో రోడ్లపైకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్క అరెస్టు చేసి టీటీసీకి తరలించారు.

- మిగతా2లో



## రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి

హంసకలం వార్త మే 09

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన విషయం పై మాజీహోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. 17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు

- మిగతా2లో



## నేడు ప్రధాని మోడీ రాక

### నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు



హంసకలం వార్త మే 09

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో

- మిగతా2లో

## గుంటనక్క కమీషన్లు మింగేసింది.. బీఆర్ఎస్ పై కవిత తీవ్ర ఆరోపణలు

హంసకలం వార్త మే 09

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని, కమీషన్ల కోసం ప్రాజెక్టును బలిపెట్టాయని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడ్–చౌదరిగూడలో శుక్రవారం నిర్వహించిన 'పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ'లో ఆమె మాట్లాడారు. ఆంధ్రోళ్లను తిట్టి ఓట్లు దండుకున్న

- మిగతా2లో



## కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

హంసకలం వార్త మే 09

కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టార ని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను

- మిగతా2లో



# పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

-మొదటిపేజీ తరువాయి

ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

# అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

భారత రాజకీయాల పై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహుతుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

-మొదటిపేజీ తరువాయి

అలాంటి పోలీసులు ఈ రోజు దేశంలోనే వెనకడుగు వేస్తున్న రాష్ట్రంలో తెలంగాన ఉందంటే బాధ అనిపిస్తుంది. ఆందోళన కూడా కనిపిస్తుంది.. ప్రభుత్వాలు మారుతుంటాయి. దాంతోపాటు ప్రాధాన్యాతలు కూడా మారుతాయి. కానీ ప్రాథమిక బాధ్యత అయిన శాంతి భద్రతలు విస్మరిస్తే రాష్ట్రమే అధోగతి పాలవుతుందని అనడానికి ఈ రెండున్నర సంవత్సరాలు ఉదాహరణన్నారు.. మన రాష్ట్రంలో శాంతి భద్రతలు అనగానే రాజకీయ వేధింపులు, ప్రతిపక్షంలో ఉన్నవారిని ట్రాప్ చేయడం తప్పితే ఏం జరగుతుంది రాష్ట్రంలో అనేదాని పై రివ్యూ చేసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. తెలంగాణ సాధించుకున్నమంటే ఏదో భౌగోళికంగా సాధించుకున్నది కాదు. ప్రశాంతమైన వాతావరణం ఉండాలి.. పెట్టుబడులు వెల్లువలా రావాలి. ఈ రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ ఉపాధి దొరకాలినే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నం అని అన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా హోంమంత్రి దగ్గరకు పరెగెత్తేవాళ్లు. రాష్ట్రంలో హోంమంత్రి లేరు. ఎందుకంటే ముఖ్యమంత్రే హోం మంత్రి. కానీ ఒక్కోసారి ఆ బాధ్యతను విస్మరించాలరేమో అనిపిస్తుంటుంది. ఎప్పుడు వెళ్లినా ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌లో సమీక్ష చేస్తున్నారని ఎప్పుడూ వింటుంటాం. ఏం సమీక్ష చేస్తున్నారని.. అనుకుంటే ఒక హోంశాఖ తప్ప మిగితా అన్ని సమీక్షలు జరుగుతంటాయి. కానీ కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని హోంశాఖను సమీక్షించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదని చెప్పుకోవాల్సి రావడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రమంత్రి కొడుకా.. వేరే వ్యక్తి కొడుకా అని కాదు.. తప్పు చేసినప్పుడు సామాన్యుడికి ఏ చట్టం ఉంటుందో ఆయనకు కూడా అదేచట్టం ఉండాలే.

## కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

-మొదటిపేజీ తరువాయి

జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మిడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళల పై మంత్రి పొంగులేటి ఆదేశం

-మొదటిపేజీ తరువాయి

రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్,ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు.ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతా మని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల ను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

## నేడు ప్రధాని మోడీ రాక

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, మఫ్టీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## బిజెపి దాడికి నిరసనగా బంద్

-మొదటిపేజీ తరువాయి

శనివారం ఉదయం నుంచే గంగుల కమలాకర్ ఇంటి వద్ద మోహరించిన పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులను అరెస్టు చేశారు. మరోవైపు కరీంనగర్‌లో నిర్వహిస్తున్న బంద్‌లో పాల్గొనేందుకు గంగాధర మండలం బూరుగుపల్లి నుంచి బయల్దేరిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను మార్గమధ్యలో పోలీసులు అడ్డుకున్నారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని బూరుగుపల్లిలోని నివాసానికి తరలించి హౌస్ అరెస్టు చేశారు. ఇక కరీంనగర్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. నగరంలో వ్యాపార వాణిజ్య సంఘాలు సచ్ఛంధంగా గా బందును పాటిస్తున్నాయి నగరంలోని అనేక ప్రాంతాల్లో వ్యాపార వాణిజ్యాలని మూసి ఉన్నాయి మరోవైపు పోలీసులు రోడ్లపైకి వస్తున్న టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులకు కొనసాగిస్తున్నారు.

## గుంటనక్క కమీషన్లు మింగేసింది.. బీఆర్ఎస్ పై కవిత తీవ్ర ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని, కమీషన్ల కోసం ప్రాజెక్టును బలిపెట్టాయని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడ్-చౌదరిగూడలో శుక్రవారం నిర్వహించిన 'పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ'లో ఆమె మాట్లాడారు. ఆంధ్రోళ్లను తిట్టి ఓట్లు దండుకున్న బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. "ప్రాజెక్టు కోసం రూ.33 వేల కోట్లు ఖర్చు చేసినా కనీసం 33 ఎకరాలకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం నీరు అందించలేకపోయింది. ఓ గుంటనక్క కమీషన్ల కోసం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రాజెక్టు డిజైన్ మార్చింది. జూరాల నుంచి శ్రీశైలానికి సోర్స్ పాయింట్ మార్చడం క్షమించరాని నేరం" అని కవిత మండిపడ్డారు. ఈ మార్పు వల్లనే ఆంధ్రప్రదేశ్‌తో వివాదాలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కవిత విమర్శలు గుప్పించారు. 'నల్లమల పులి బిడ్డ'నని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనుల్లో తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎద్దేవా చేశారు. కానీ, ప్రాజెక్టు పేరుతో రూ.6 వేల కోట్ల బిల్లులు చెల్లించి కమీషన్లు తీసుకున్నారని, ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కూడా వాటా ఉందని సంచలన ఆరోపణలు చేశారు. దసరాలోపు పనులు ప్రారంభించకపోతే పాదయాత్ర చేసి కాంగ్రెస్‌ను ఎండగడతామని హెచ్చరించారు. తాము అధికారంలోకి వస్తే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని కవిత హామీ ఇచ్చారు. నీటి పారుదలపై వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేలా ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## పర్యావరణవేత్త, వన్యప్రాణి ప్రేమికుడు





ప్రముఖ పర్యావరణవేత్త, వన్యప్రాణుల డాక్యుమెంటరీల అగ్రగామి, సర్ డేవిడ్ అటెన్ బరో నూరవ పుట్టినరోజు పూర్తి చేసుకుని 101లోకి ప్రవేశించారు. తన జీవితమంతా వన్యప్రాణుల సంక్షేమానికి, వాటి మనుగడకు అంకితం చేసిన డేవిడ్ ప్రపంచవ్యాప్త పర్యావరణ ప్రేమికులు, వన్యప్రాణుల సంరక్షకులకు సుపరిచితులు. 1952లో ప్రపంచ ప్రఖ్యాత బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌లో జంతువులు, ఖనిజాలు, వృక్షాలకు సంబంధించిన క్విజ్‌ల నిర్వాహకుడిగా చేరారు. ప్రకృతి శాస్త్రంలో పట్టభద్రుడైన డేవిడ్‌కి సహజంగా ప్రకృతి పట్ల, వన్యప్రాణుల జీవితాల పట్ల మక్కువ ఏర్పడింది. దాంతో ఆయన బీబీసీలో అంచెలంచెలుగా ఎదిగి వన్యప్రాణుల డాక్యుమెంటరీల రూపకర్తగా స్థిరపడ్డారు. 1954లో ఆయన రూపొందించిన మొదటి వన్య జీవన డాక్యుమెంటరీ 'ది జూ క్వెస్ట్'కి ఆయనే హోస్ట్, స్క్రిప్ట్ రైటర్‌గా వ్యవహరించారు. వన్యప్రాణుల జీవితాలను లోతుగా అధ్యయనం చేసిన అతి కొద్ది మంది పర్యావరణవేత్తల్లో ఆయన ఒకరు. ఆఫ్రికా ఖండంలోని జీవ వైవిధ్యం, ఆర్కిటిక్, అంటార్కిటిక్ ఖండాల్లోని అరుదైన ప్రాణులు, సహారా, గోబీ వంటి నిర్జన ఎడారుల్లోని వన్యప్రాణులు, అట్లాంటిక్, పసిఫిక్, హిందూ మహా సముద్రాలలోని జలచరాలు, వేల కిలోమీటర్ల దూరం వలసలు పోయే పక్షులు మొదలైన జీవుల జీవితాలను డాక్యుమెంటరీలుగా రూపొందించిన ఘనత ఆయనదే. ఆయన డాక్యుమెంటరీలు కేవలం వన్య విజ్ఞానానికి మాత్రమే పరిమితం కాలేదు. భూమి పరిణామ క్రమం, జీవ పరిణాక్రమం, పర్యావరణ అసమతుల్యత, వాటి వల్ల ఏర్పడుతున్న సమస్యలు, జనాభా విస్ఫోటనం, అడవుల క్షీణత, క్షీణిస్తున్న ధృవపు మంచు వంటి సమకాలీన సమస్యలను ప్రస్తావిస్తూ ఆయన ఎన్నో డాక్యుమెంటరీలు రూపొందించారు.వన్యప్రాణులు, పర్యావరణ సంబంధిత డాక్యుమెంటరీల రూపకల్పన కోసం ప్రపంచవ్యాప్తంగా ఆయన తన బృందంతో ఎన్నో సాహస యాత్రలు చేసారు. కొన్ని అరుదైన సంఘటనల చిత్రీకరణ కోసం వారు రోజుల తరబడి నిరీక్షించిన సందర్భాలున్నాయి. ఎన్నోసార్లు ప్రమాదం అంచుల దాకా వెళ్ళి వచ్చారు. ఆయన స్ఫూర్తితో చాలా మంది వన్యప్రాణుల డాక్యుమెంటరీల రూపకర్తలుగా మారారు. ఈ డాక్యుమెంటరీలు జంతు విజ్ఞాన చరిత్రలో మైలురాళ్ళుగా మారాయి. జంతు ప్రపంచం గురించి మానవుల ఊహాలను ఈ డాక్యుమెంటరీలు సమూలంగా మార్చేసాయి. భూమి మనుగడకు వన్యప్రాణుల ఉనికి ఎంత ముఖ్యమో అవి వివరించాయి. జంతువుల ప్రవర్తన, వాటి మనుగడ వెనుక దాగిన ఆసక్తికరమైన అంశాలను వివరించడంలో ఆయనకు సాటి మరెవరూ లేరు. నేషనల్ జియోగ్రాఫిక్ చానెల్, డిస్కవరీ చానెల్, సోనీ, బీబీసీ ఎర్త్ వంటి ఇన్ఫో ఎంటర్‌టెయిన్‌మెంట్ చానెల్స్‌లో ఆయన రూపొందించిన డాక్యుమెంటరీలు తరచుగా ప్రసారమవుతాయి. ఆయన రూపొందించిన "ది లైఫ్ కలెక్షన్", "నేచురల్ వరల్డ్", "వైల్డ్ లైఫ్ ఆన్ వన్", "ప్లానెట్ ఎర్త్", "ది బ్లూ ప్లానెట్", "నేచర్స్ గ్రేట్ ఈవెంట్స్", "ఫ్రోజెన్ ప్లానెట్" వంటి డాక్యుమెంటరీలు ప్రపంచవ్యాప్త టెలివిజన్లలో ప్రసారమై కోట్లాది ప్రేక్షకులు, శాస్త్రవేత్తల ప్రశంసలందుకున్నాయి. పర్యావరణవేత్తగా, వన్యప్రాణుల పరిరక్షణ ప్రవక్తకుడిగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆయన సుపరిచితులు. ఆయన చేసిన కృషికి గాను ఎన్నో అవార్డులనందుకున్నారు. మానవుల మనుగడ కోసం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న పర్యావరణ విధ్వంసం, వనరుల దోపిడి, వన్యజీవుల అంతర్థానం వంటి పలు అంశాలపై ఎన్నో వేదికలపై తన గళం వినిపించారు. తన డాక్యుమెంటరీల ద్వారా ప్రజలను, ప్రభుత్వాలను చైతన్యపరిచే పనిని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. నూరేళ్ళ వయసు వచ్చినా ఈనాటికి చురుకుగా పనిచేస్తూ సమాజ శ్రేయస్సు కోసం తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న అటెన్‌బరో కృషిని ప్రజలు గుర్తుంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పర్యావరణం పట్ల, వన్యప్రాణుల పట్ల ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నెరవేర్చాల్సిన అవసరం ఉంది.

# తలసేమియా బాధితులలో భరోసా నింపుదాం!






ప్రాణాంతక మహమ్మారి తలసేమియాతో పోరాడుతున్న చిన్నారులకు అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్టీఆర్ ట్రస్టు కీలక కార్యక్రమాన్ని చేపట్టింది. మే 10న హైదరాబాద్‌లోని జలవిహార్, నెక్లెస్ రోడ్ వద్ద 3కె, 5కె, 10కె రన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ట్రస్టు స్థాపించిన నాటి నుంచి సామాజిక బాధ్యతగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నా, తలసేమియా బాధితుల కోసం చేసే పోరాటం మాకు అత్యంత ప్రాధాన్యమైనది. వ్యాధి బాధిత చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపే ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. హైదరాబాద్ నగరవాసులు, యువత, స్వచ్ఛంద సంస్థలు పెద్దయెత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. రక్తదానం ప్రాణదానంతో సమానం, ఆ దిశగా ప్రజలను చైతన్యపరచడమే మా లక్ష్యం. తలసేమియా బాధితులకు అండగా నిలవడానికి అవసరమైన వనరులను సమకూర్చడమే ఈ పరుగు ప్రధాన ఉద్దేశ్యం. తలసేమియా విముక్త సమాజం కోసం, సామాజిక స్పృహను పెంపొందించడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ పరుగు శారీరక దృఢత్వం కోసం కాదు. ఇది ఒక ఆశయం కోసం చేసే పరుగు. తలసేమియా అంటే ఒక జన్యుపరమైన రక్త రుగ్మత. ఈ వ్యాధి ఉన్న వారిలో హిమోగ్లోబిన్ సరిగా ఉత్పత్తి కాదు. దీనివల్ల వారు నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది. గత కొన్నేళ్లుగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఒక ఆశాదీపంలా నిలుస్తోంది. ఉచిత రక్తనిధి ద్వారా వందలాది చిన్నారులకు, వారి కుటుంబాలకు అండగా నిలుస్తుంది. ఈ రన్ లక్ష్యం సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరికీ ఈ వ్యాధిపై అవగాహన కల్పించడం, నిధుల సేకరణ, బాధితుల చికిత్స కోసం కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చడం, రక్త దానం పట్ల యువతను చైతన్యపరచడం. తలసేమియా చికిత్సకు అయ్యే ఖర్చు సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు తలకు మించిన భారం. అంతకంటే ముఖ్యంగా సరైన సమయంలో రక్తం లభించక ఎందరో చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ వంటి సంస్థలు గత కొన్ని దశాబ్దాలుగా ఉచితంగా రక్త మార్పిడి సేవలు అందిస్తున్నా, ఈ సమస్యను సమూలంగా నిర్మూలించాలంటే సామాజిక చైతన్యం అవసరం. ఒకరి రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడితే, ఒకరి పరుగు వంద మందిలో అవగాహన పెంచుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం అంటే కేవలం టికెట్ కొనడం కాదు. ఒక చిన్నారి కళ్ళల్లో వెలుగులు నింపే బాధ్యత. ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత ఇలా అన్ని వర్గాల వారు కలిసి నడిచినప్పుడే ఈ సమస్య తీవ్రత అందరికీ అర్థమవుతుంది. కేవలం హైదరాబాద్ వంటి నగర ప్రాంతాలకే పరిమితం కాకుండా, ఈ సందేశం మారుమూల గ్రామాలకు కూడా చేరాలి. మే 8, 9 తేదీలలో బంజారాహిల్స్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో రన్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నాం. పాల్గొనేవారు ఇక్కడ తమ రన్ కిట్స్ తీసుకోవచ్చు, ఈవెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. 10కె రన్ బహుమతులు 3 వయస్సు విభాగాల (పురుషులు, మహిళలు)లో ఉంటాయి. 18 నుంచి 34 సంవత్సరాలు, 35 నుంచి 49 సంవత్సరాలు, 50 సంవత్సరాలు పైబడిన వారు. మొదటి బహుమతి రూ.15,000, రెండో బహుమతి రూ.10,000, మూడో బహుమతి రూ.8,000. సేవా స్ఫూర్తితో పనిచేస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్, హైదరాబాద్‌లో ప్రత్యేకంగా 25 బెడ్స్‌తో తలసేమియా కేర్ సెంటర్‌లను నిర్వహిస్తోంది. రక్తం కోసం ఎదురుచూసే తలసేమియా బాధితులు వారి తల్లిదండ్రుల కన్నీళ్లను తుడిచిన విశ్వసనీయ కేంద్రం ఎన్టీఆర్ ట్రస్ట్. కుల మతాలకు, ధనిక, పేదరికాలకు అతీతంగా ఉచితంగా రక్తం, ఫిల్టర్స్, మందులను అందిస్తోంది. ప్రారంభం నుంచి ఇప్పటివరకు అన్ని బ్లడ్ సెంటర్ల ద్వారా మొత్తం 23,706 యూనిట్ల రక్తాన్ని ఉచితంగా అందించింది. ఈ ట్రస్టు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ×ూా 9000--2015--సర్టిఫైడ్ బ్లడ్ బ్యాంకులను నిర్వహిస్తోంది. హెచ్ఐవి, హెపటైటిస్ బీ, సీ, మలేరియా వంటి వ్యాధుల కోసం స్క్రీనింగ్ చేస్తుంది. తలసేమియా బారిన పడిన ఒక బిడ్డకు ఏడాదికి అయ్యే ఖర్చు వివరాలు... రక్త యూనిట్ల ధర రూ.51,000; ల్యూకో ఫిల్టర్ ఖర్చు రూ.26,000; మందులు రూ.84,000; విటమిన్ సప్లిమెంట్లు రూ.20,000; వైద్య పరీక్ష ఖర్చు రూ.32,000; ఇతర (రవాణా, ఆహారం మొదలైనవి) ఖర్చులు రూ.37,000 వెరసి... సంవత్సరానికి రూ.2,50,000 అవుతుంది. ప్రతి తలసేమియా రోగికి సంవత్సరానికి 17సార్లు రక్త మార్పిడి చేయాలి. ఈ పరిస్థితిని అధిగమించడానికి సాధారణ ప్రజలలో అవగాహన పెంచడం తప్పనిసరి. కావున యువత వేసే ప్రతి అడుగు, ఒక బిడ్డ గుండె చప్పుడును ఆపకుండా కాపాడుతుంది. పరుగులో పాల్గొనడమే కాకుండా, రక్తదానం చేయండి. మీ రక్తం ఒక ప్రాణానికి ప్రాణవాయువు అవుతుంది. మే 10న జరిగే 10కె రన్ పరుగులో భాగస్వాములై, మానవత్వాన్ని చాటుదాం. తలసేమియా బారిన పడిన చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు చేయి చేయి కలుపుదాం.

# ఆత్మగౌరవానికి ప్రతీక లేబర్ అడ్డాలు




లేబర్ అడ్డాలు (కార్మిక కూడళ్లు) కేవలం పనికోసం వేచిచూసే ప్రదేశాలు కావు, అవి శ్రమజీవుల ఆత్మగౌరవానికి, స్వాభిమానానికి ప్రతీకలు. కష్టజీవుల ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేబర్ అడ్డాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో 80 లక్షల మంది అసంఘటిత కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గంగా, వారిని గౌరవప్రదమైన జీవనం వైపు నడిపించే కేంద్రాలుగా ఈ అడ్డాలు మారబోతున్నాయి. తెల్లవారుజామునే లేచి, ఎండనక, వాననక పని కోసం రోడ్డెక్కి, ఆత్మవిశ్వాసంతో కష్టపడే శ్రామికులకు నైతిక బలం ఈ అడ్డాలు. కూటమి ప్రభుత్వం కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు లేబర్ అడ్డాల వద్ద ఆధునిక వసతులు, విశ్రాంతి గదులు కల్పించాలని నిర్ణయించింది. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ మాటల్లో చెప్పాలంటే-- "ఆత్మగౌరవం లేని జీవితం వ్యర్థం. ఆత్మగౌరవంతో జీవించాలంటే మనిషి కష్టాలను అధిగమించాల్సి ఉంటుంది". ఒకప్పుడు నోట్లోకి నాలుగు వేళ్ళు వెళ్ళాలంటే కూలి చేయాల్సిందే. ఉన్న ఊరిలో ఉపాధి లేక పట్టణాలకు వలసపోయి అడ్డా కూలీలుగా మారిన ఉదంతాలు కోకొల్లలు, గ్రామాల నుంచి పని కోసం నగరంలోని కూలీ అడ్డాకు తరలివచ్చేవారు. ప్రతిపక్ష నాయకుడుగా రాష్ట్రంలో పర్యటించినప్పుడు కుటుంబాన్ని పోషించడానికి ఆ కష్టజీవులు పడుతున్న తపనకు ఫుల్ స్టాఫ్ పెట్టాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు మదిలో మెదిలింది. నిరుపేద కుటుంబాలు మనుషులుగా తల ఎత్తుకుని బతికినప్పుడే కదా అభివృద్ధి అని ఆయన భావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ కూలీలకు ఏదో ఒక ప్రయోజనం చేకూర్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా కార్యాచరణ ప్రణాళికకు రూపకల్పన ప్రారంభించింది. ఆ ప్రణాళికకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులు పనుల కోసం రోజూ ఉదయం రోడ్లపక్కన వేచి చూసే పని లేకుండా లేబర్ అడ్డాలకు శ్రీకారం చుట్టింది. మేడే రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణా జిల్లా పమిడిముక్కలో ఈ లేబర్ అడ్డాను లాంఛనంగా ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 15 నగరాల్లో ఈ అడ్డాలను నిర్మిస్తున్నారు. రాబోయే రోజుల్లో వీటిని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మార్చనున్నారు. స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులిస్తారు. తద్వారా వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి స్కిల్డ్ లేబర్‌గా తయారు చేస్తారు. ఇప్పటికే నైపుణ్యం ఉన్న వారికి కూడా మరింత శిక్షణ ఇచ్చి హైపవర్ స్కిల్డ్ లేబర్‌గా గుర్తిస్తారు. తద్వారా కార్మికుల సంక్షేమం, జీవితాలను సమూలంగా మార్చాలన్నది చంద్రబాబు ఉద్దేశం. అంతేకాకుండా ఈఎస్ఐ ఆస్పత్రుల ద్వారా వీరికి మెరుగైన వైద్యం అందిస్తారు. కార్మికుల సేవలు అవసరమైన ప్రజలు నేరుగా లేబర్ చౌక్‌కు వెళ్ళి సంప్రదించొచ్చు. అంతేకాకుండా కార్మికులకు పక్కా చిరునామా, వీరందరి కోసం తగిన సదుపాయాలతో ప్రత్యేక భవనాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. అందుకు సంబంధించి స్థల సేకరణ కూడ జరుగుతున్నది. లేబర్ అడ్డాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15 లక్షలు చొప్పున ఖర్చు చేస్తారు. వీటిలో తాగునీటి సదుపాయం, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, వంద నుంచి రెండు వందల మంది కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తారు. వచ్చే ఏడాదిలో రాష్ట్రానికి మరిన్ని ప్రైవేట్ కంపెనీలు రానున్నాయి. ఆయా కంపెనీల నిర్మాణాలు సాగేటప్పుడు వారికి నైపుణ్యం ఉన్న కార్మికులు కావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న కార్మికులను పెంచడం ద్వారా పెట్టుబడిదారులు వేర్వేరు ప్రాంతాల నుంచి కార్మికులను తెచ్చుకోకుండా స్థానికులకు ఉపాధి కల్పించాలనేది చంద్రబాబు నాయుడు ఆలోచన. ఆ దిశగా అడుగులు వేయడం వల్ల కార్మికులకు మేలు జరుగుతుందని, రాష్ట్రానికి కూడా ఉపయోగపడుతుందనే ముందు చూపుతోనే ఆయన లేబర్ అడ్డాలకు శ్రీకారం చుట్టారు. గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా కార్మికుల సంక్షేమం కోసం కబుర్లు చెబుతూ కాలక్షేపం చేయకుండా వారి కోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం కూటమి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం.

# కమ్మ కార్పొరేషన్‌లో కొత్త జోష్

- కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి రమేష్‌కు తుమ్మల అభినందనలు
- పేద కుటుంబాల అభివృద్ధే లక్ష్యం..సేవలకు సిద్ధమన్న బండి రమేష్

కూకట్‌పల్లి, మే 9 ( హంసకలం వార్త )

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బండి రమేష్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కమ్మ కార్పొరేషన్ ద్వారా కమ్మ సామాజిక వర్గానికి మరింత మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో యువతకు ప్రోత్సాహం కల్పించే విధంగా కార్పొరేషన్ పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన



నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బండి రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు

# బీసీ కులగణనపై కాంగ్రెస్ దీక్ష

శేరిలింగంపల్లి, మే 9 ( హంసకలం వార్త )

దేశవ్యాప్తంగా బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులను స్పష్టంగా గుర్తించాలంటే కులగణన తప్పనిసరి అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నాయకుడు వి హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్‌పేట్‌లో నిర్వహించిన నిరాహార దీక్షకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనకు కులగణన కీలకమని, జనాభా ఆధారంగా విద్య, ఉద్యోగాల్లో తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కులగణనపై ప్రభుత్వం




వెంటనే స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీల సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ నిరాహార దీక్ష బీసీల హక్కుల పోరాటంలో కీలక మలుపుగా మారనుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు,



మాజీ కార్పొరేటర్ అభ్యర్థులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, కార్మిక విభాగం నాయకులు, మైనారిటీ ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, విద్యార్థి నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఐక్యత చాటారు..

# కళతో రోడ్డు భద్రత





- కళతో రోడ్డు భద్రతపై బలమైన సందేశం..
- హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలపై చిత్రాల్లో చైతన్యం..
- అతివేగం ప్రమాదాలపై కళాకారుల హెచ్చరిక..
- కళాభవన్‌లో ఆకట్టుకున్న ఆర్ట్ ఫర్ లైఫ్ ప్రదర్శన..

హైదరాబాద్, మే 9 ( హంసకలం వార్త )

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సందేశాత్మక కళాప్రదర్శన విశేష స్పందన పొందింది. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంస్థ ఉపాధ్యక్షుడు, ఎండీ వై. నాగిరెడ్డి సూచనల మేరకు హైదరాబాద్ ప్రాంతీయ మేనేజర్ సుధా పరిమళ పర్యవేక్షణలో కళాభవన్‌లో నిర్వహించిన ఆర్ట్ ఫర్ లైఫ్ కార్యక్రమం ఆకట్టుకుంది. ప్రమాద రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రదర్శనలో కళాకారులు తమ చిత్రాలతో రోడ్డు భద్రతపై బలమైన సందేశాలు అందించారు. ట్రాఫిక్ నిబంధనల పాటింపు, హెల్మెట్ అవసరం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, అతివేగం కారణంగా నాశనమవుతున్న కుటుంబాల పరిస్థితులను హృద్యంగా చిత్రీకరించారు. చిత్రలేఖనం విభాగంలో 35 మంది, రేఖాచిత్ర విభాగంలో 21 మంది, శిల్పకళ విభాగంలో ఇద్దరు కళాకారులు పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. సుధా పరిమళ మాట్లాడుతూ చట్టాల అమలుతో పాటు కళల ద్వారా కూడా సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. కళాకారుల ప్రతిభ ప్రజల్లో చైతన్యం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది..

# బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

ఆల్విన్ కాలనీ, మే 9 ( హంసకలం వార్త )

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో నివసిస్తున్న షఫీ (29) అనారోగ్యంతో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. యువకుడి ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితిని తెలుసుకొని మానవత్వంతో ముందుకు వచ్చిన దొడ్ల రామకృష్ణ గౌడ్ డివిజి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలు, బాధలు తెలుసుకొని వెంటనే స్పందించడం దొడ్ల కుటుంబానికి ఉన్న ప్రత్యేకత అని కాలనీ వాసులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మజర్,



రెహ్మాన్, శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు..

## కాలనీల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



అల్విన్ కాలనీ, మే 9 ( హంసకలం వార్త )

గతంలో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరిన నేపథ్యంలో చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యుడు, ప్రజా లెక్కల సంఘం ఛైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లగా, అధికారులతో మాట్లాడి గాంధీనగర్ కాలనీలో చెత్త, మట్టి తొలగింపు పనులు చేపట్టినట్లు వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీల రోడ్లపై పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నాలాలు, రోడ్లు, చెరువుల్లో వేయకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పరిశుభ్రత పరిరక్షణలో సిబ్బంది, కాలనీ సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్, నాగేశ్వర నాయక్, మల్లేష్, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు..

## 99 రోజుల ప్రణాళికకు ప్రజాదరణ

మహేశ్వరం, మే 9 ( హంసకలం వార్త )



ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభమై నేటికి 63 రోజులు పూర్తయ్యాయని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల బృహత్తర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలతో పాటు గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వైద్యం, విద్య, సాగు, పారిశుద్ధ్యం, రహదారి భద్రత, మహిళా సాధికారత వంటి అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని అధికార యంత్రాంగాన్ని అభినందించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక సభల్లో ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తుండటం మంచి పరిణామమన్నారు. మరో 36 రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను తెలియజేయాలని పిలుపునిచ్చారు

## పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ సభకు రెడీ

- పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ పవర్ షో
- భారీ సభకు కిషన్ రెడ్డి దిశానిర్దేశం
- సభ విజయమే లక్ష్యంగా నేతల మంతనాలు
- రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా కార్యకర్తల తరలింపు



సికింద్రాబాద్, మే 9 ( హంసకలం వార్త )

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బీజేపీ భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు విస్తృత స్థాయిలో సన్నాహాలు చేపట్టాయి. సభా విజయవంతానికి సంబంధించిన ఏర్పాట్లపై సభా స్థలంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతం రావు, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉండటంతో వేదిక నిర్మాణం, వాహన పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, కార్యకర్తల సమన్వయం వంటి అంశాలపై నేతలు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, రాష్ట్ర రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సభకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడిందని నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సభ ద్వారా ప్రజల్లో బీజేపీపై మరింత విశ్వాసం పెంపొందేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు ఆకాంక్షించారు..

# ఏఐయూకేఎస్ జాతీయ

## మహాసభలను జయప్రదం చేయాలి



హంసకలం వార్త, మే 09:

అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ, ఏఐయూకేఎస్ జిల్లా నాయకులు పెద్దింటి తాయప్పలు అన్నారు.ఈ నెల 11,12,13 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో నిర్వహించనున్న నేపథ్యంలో ఉడ్మల్ గిద్ద గ్రామంలో సభల వాల్ పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోండా రైతులకు నష్టం చేస్తూ,కార్పొరేట్ కంపెనీలకు మేలు కలిగించే విధంగా రైతు వ్యతిరేక బిల్లులను తెస్తున్నారన్నారు.రైతుల పంటలకు కానిసా మద్దతు ధర లేక,పెట్టుబడికి చేసిన అప్పులు తీర్చలేక చాలా మంది రైతులు బల్మరణికి పాల్పడుతున్నారు.రైతుల బ్రతుకులు మార్చడానికి,వాళ్ళ సమస్యలు పరిస్కారం చేయడం కోసం ఏ ప్రభుత్వాలు కూడా లేవని ఏద్దేవా చేశారు.ఈ బీజేపీ పాలనలో రైతులు కష్టాలో ఉంటే బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు మేలు చేస్తూ వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తున్నారన్నారు.అదే రైతు రూ.లక్ష అప్పు తీసుకుంటే బ్యాంకు అధికారులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు.కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిఆండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పి.మధు,జిల్లా నాయకులు టి.మహేష్,యం.రాజు, మదర్, గోపాల్, బాషా, హనుమంతు,యన్ బాలప్ప,తలారి నర్సింలు,యం. గోవిందు ,వెంకటప్ప,మాల నర్సింలు,లడ్డి బాలప్ప,తలారి శామమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

-విగ్రహదాత సయ్యద్ జహంగీర్ హుస్సేన్ అభినందించిన ప్రముఖులు

హంసకలం వార్త, మే 09:



కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గాజులరామారం సుభాష్ చంద్రబోస్ నగర్ లో శనివారం జరిగిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యనేతలు హాజరు కావడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి వెన్నెల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్ ఇండియా దళిత సేన మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు ముఖ్యనాయకులు మాట్లాడుతూ...సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గం యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు వివిధ పార్టీల ముఖ్యనేతలు దళిత సంఘాల నాయకులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా విగ్రహ దాత డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తాను నెలకొల్పడం సంతోషకరంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని వందలాది మంది దళితులు ప్రజలు స్థానికులు మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## దైవానుగ్రహంతో గ్రామం సుభిక్షంగా ఉండాలి

-ప్రజలందరూ అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలి..

-మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

హంసకలం వార్త, మే 09:



గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆకాంక్షించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో ఉమామహేశ్వరస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వరస్వామి ధ్వజస్తంభ గణపతి,పార్వతి, సుబ్రహ్మణ్యేశ్వర, నవగ్రహ సహిత గ్రామదేవత నాభిశిల బొడ్రాయి,భూలక్ష్మి,శ్రీలక్ష్మి సమేత ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ వేడుకకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు గ్రామస్తులు అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామదేవతల ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...దైవానుగ్రహం అందరిపై ఉండాలని,దేవుని ఆశీస్సులతో పాడి పంటలు సంవృద్ధిగా పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గండి రాధమ్మ,గండి మహేష్,రాగం రమేష్, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి,బోడ శ్రీనునాయక్,వెన్నె వీరయ్య ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు ,గ్రామ పెద్దలు,భక్తులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై బీఆర్ఎస్ ఫోకస్

కుత్బుల్లాపూర్, మే 9 ( హంసకలం వార్త )

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127వ రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణలో నిజమైన ఓటర్ల గుర్తింపు అత్యంత కీలకమన్నారు. నకిలీ ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు, అసలు వ్యక్తులు లేని పేర్లతో నమోదైన ఓట్లను గుర్తించి తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ సభ్యుల ఓట్ల మ్యాపింగ్‌తో పాటు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు సక్రమంగా జరిగేలా నాయకులు అప్రమత్తంగా



వ్యవహరించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు, సంక్షేమ సంఘాలు, యువత సమన్వయంతో పనిచేస్తే ఓటరు జాబితాలో తప్పిదాలకు తావుండదన్నారు. ప్రతి ఓటు విలువైనదని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో చేపట్టనున్న సభ్యత్వ



నమోదు కార్యక్రమం, కొత్త కమిటీల నియామకం, పార్టీ బలోపేతంపై చేపట్టాల్సిన కార్యాచరణను కూడా వివేకానంద్ వివరించారు. ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఎర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# చింతల్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

చింతల్, మే 9 ( హంసకలం వార్త )

128వ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ పూజా మహోత్సవంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం భక్తులతో కలిసి జరిగిన శోభాయాత్రలో పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద్ మాట్లాడుతూ హనుమంతుడు బలం, భక్తి, బుద్ధికి ప్రతీక అని పేర్కొన్నారు. పవనసుతుడి



ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తి మార్గం సమాజానికి సానుకూల శక్తిని అందిస్తుందని అన్నారు. పూజా కార్యక్రమంలో నిర్వాహకులు



వెంకట్, దిలీప్, రాజు గౌడ్, నాయకులు వేణు యాదవ్, అరుణ్, కిషోర్ చారి, రాకేష్ జలిగాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ బహిరంగ సభ.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు: సీపీ సుమతి

హంసకలం వార్త, మే 09:

హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నగర యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సభకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై నగర పోలీస్ కమిషనర్ సుమతి కీలక వివరాలను వెల్లడించారు. సభను ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించారు. బహిరంగ సభ దృష్ట్యా.. రేపు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకూ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై ఎక్కడైనా వాహనాలను పార్క్ చేస్తే.. వాటిని వెంటనే




సీజ్ చేస్తామని హెచ్చరించారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని, వాహనదారులు పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ (QR) కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు..

# దేశ అభివృద్ధి ప్రధాని మోడీ చేతుల్లోనే

-మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

హంసకలం వార్త, మే 09:

ప్రధాని నరేంద్రమోడీ దేశ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని,అలాంటి గొప్ప నాయకుడు తెలంగాణ అభివృద్ధిపై దృష్టి పెట్టడమే కాకుండా నేడు(ఆదివారం) రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ప్రధాని మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పలు విషయాలను వివరించారు.”దేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి రావడం ప్రతి తెలంగాణ ప్రజలకు గర్వకారణం.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని మరోసారి స్పష్టంగా చూపించేలా వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించబోతున్నారు.సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్తును మార్చే విధంగా ఉండబోతున్నాయి.రహదారులు,రైల్వేలు,హాస్పిటల్స్,వ రౌలిక సదుపాయాలు,పరిశ్రమలు వంటి కీలక రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ ప్రాజెక్టులు తెలంగాణ యువతకు ఉద్యోగ



అవకాశాలు,రైతులకు సౌకర్యాలు,ప్రజలకు అభివృద్ధిని అందించబోతున్నాయి.ఇది మాటల ప్రభుత్వం కాదు..పనుల ప్రభుత్వం..ఇది ప్రచార రాజకీయాలు కాదు..ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం..కానీ దురదృష్టవశాత్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి తమవిగా చెప్పుకోవడంలో బిజీగా ఉంది.కేంద్రం నిధులు ఇస్తే వాటిపై తమ స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైంది.ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..ఇప్పటికీ ప్రజలకు స్పష్టమైన అమలు చూపించలేకపోతోంది..రైతు,యువత,మహిళ,నిరుద్యోగి-ప్రతి వర్గం నిరాశలో ఉంది.మరోవైపు బీజేపీ ప్రభుత్వం మాత్రం దేశ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోంది.ప్రపంచ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచుతూ,దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ అని” ఆయన అన్నారు.అందుకే ఈ నెల 10వ తేదీన జరిగే సభ,అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

# హనుమంతరావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన

-రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్

హంసకలం వార్త, మే 09:

జనగణనతో పాటు బీసీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు శనివారం రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ దీక్ష శిబిరానికి చేరుకుని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ...బీసీల సామాజిక న్యాయం కోసం పోరాటమని,హక్కుల సాధన కోసం నిరంతర ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల గళాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించే ధైర్యవంతమైన నాయకత్వం హనుమంతరావుదని పేర్కొన్నారు."జనగణన మాత్రమే కాదు...బీసీలకు న్యాయం చేసే వర్గీకరణ కూడా జరగాలి"అంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటమే కాంగ్రెస్ సిద్ధాంతమని స్పష్టం చేశారు. రామంతాపూర్ నుంచి ప్రజాస్వరం మరింత బలంగా వినిపిస్తోందని తెలిపారు.హనుమంతరావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.బీసీలకు న్యాయం జరగాలనేది హనుమంతరావు ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి షేక్ సమీర్ భాయి,జాంగిర్ భాయ్, గంగపుత్ర భాస్కర్,చిన్న,చోటు భాయ్,తదితరులు పాల్గొన్నారు.




# మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





హంసకలం వార్త, మే 09:

మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని శాంతిభద్రతల అంశాలపై, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఉప్పల్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు,కాలనీల్లో భద్రతా ఏర్పాట్లు,మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు,రాత్రి పహారా బలోపేతం వంటి అంశాలను ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా సీపీ సుమతి ఐపీస్ మాట్లాడుతూ... ప్రజల భద్రత తమ ప్రాధాన్యత అని,ఉప్పల్ ప్రాంతంలో పోలీసింగ్ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండారి నీలంరెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి,రాజిరెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఊర చెరువుల్లో పునరుద్ధరణ పనులు ప్రారంభం







హంసకలం వార్త, మే 09:

ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మందమర్రి మండలంలోని పొన్నారం, ఆదిల్ పేట గ్రామాల్లోని ఊర చెరువుల్లో శనివారం మట్టి పూడికతీత పనులు ప్రారంభించారు. పొన్నారంలో గ్రామ సర్పంచ్ పెంచాల మధు,ఆదిల్ పేటలో గ్రామ సర్పంచ్ నెందునూరి పున్నంలు ఇరిగేషన్ డిఈఈ శారదతో కలిసి చెరువుల పునరుద్ధరణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చెరువుల పరిరక్షణకు పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు.చెరువుల పునరుద్ధరణ ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెంపుతో పాటు రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ కిరణ్మయి, ఇరిగేషన్ ఏఈ నాగశిల్పా,గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

హంసకలం వార్త, మే 09:






జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి వ్యవసాయశాఖ అధికారులు, తహసిల్దారులు ,రైస్ మిల్లర్ల అసోసియేషన్,లారీ అసోసియేషన్ ప్రతినిధులు ,ఐకెపి సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు, తరలింపు, లారీలు,హమాలీ ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగిందని, ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి నాణ్యత,తేమ శాతం ,రైతులకు టోకెన్ అందించాలని తెలిపారు.రవాణాశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి కొనుగోలు ప్రక్రియ అనంతరం గోదాములకు,రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని,జిల్లాలో చేపట్టిన వారి ధాన్యం సాగులో దాదాపు 65శాతం మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతుందని తెలిపారు.జిల్లాలో 12రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం వచ్చిన లారీలను రోజుకు కనీసం10లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాన్యం నిల్వ చేసేందుకు 6గోదాములు అందుబాటులో ఉన్నాయని,జైపూర్ లోని సుముఖ గోదాములో 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో 11మెట్రిక్ టన్నుల నుండి 12మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని,ఇప్పటి వరకు 25వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు .లారీలు ,అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గోదాముల సామర్థ్యం,హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా,అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. దండేపల్లి లో దాదాపు 40 వేల ఎకరాలు, లక్షెట్టిపేట మండలంలో దాదాపు 28 వేల ఎకరాలు, హాజీపూర్ లో 6 వేల ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, ఈ ప్రకారంగా వచ్చే ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, లారీలు, హమాలీల లభ్యత పరిశీలించుకుని అవసరం మేరకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖ పూర్తి స్థాయి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లులు, లారీలు, హమాలీలు, కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభకు భారీగా తరలిరావాలి

-రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్ కుమార్

హంసకలం వార్త, మే 09:



ప్రధాని మోడీ సభకు భారీగా తరలిరావాలని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణకు విచ్చేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా రూ.7823 కోట్ల విలువగల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మరికొన్నింటిని జాతికి అంకితం చేయనున్నారన్నారు.దాని తర్వాత సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో బిజెపి-తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారన్నారు.ఆపరేషన్ సింధూర్ తర్వాత,పశ్చిమ బెంగాల్ బిజెపి గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా మన రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారీ సంఖ్యలో తరలివెళ్లి ఘనంగా స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ వెస్ట్ పేజ్ లో విస్తృతంగా పర్యటించిన

-ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

-లేఔట్ లో నివాసతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ



హంసకలం వార్త, మే 09:

ఉప్పల్ భగాయత్ వెస్ట్ సైడ్ కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలు అపార్ట్మెంట్లను సందర్శించి నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లేఔట్ లో రోడ్లు, డ్రైనేజ్,వీధి దీపాలు,కమ్యూనిటీ హాల్ బిల్డింగ్, లేఔట్ లో బయటనుంచి చెత్త ట్రాక్టర్లు తీసుకువచ్చి అస్తవ్యస్తంగా రోడ్లపై నింపడం వలన రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,అదేవిధంగా పలు సమస్యలను నివాసతులు లేవనెత్తగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి ఆయా సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి,శివప్రసాద్,డాక్టర్ రాఘవేందర్, శ్రీరామ్,సందీప్,విష్ణువర్ధన్ రెడ్డి,మల్లికార్జున్,కమల్, మహిపాల్,టీవీఎస్ఎస్ కృష్ణమూర్తి,ఆదిత్య, బాలకృష్ణ, నరోత్తంరెడ్డి ,శేషాచారి ,కృష్ణ, రాజు,సందీప్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,వాసవి మెట్రో పోలీస్ అపార్ట్మెంట్ వాసులు, తదితర అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన మహిళకు సకాలంలో చికిత్స

-ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలి..

-పాము కాటుకు గురైన వెంటనే భయపడొద్దు..

-నాటు వైద్యం ఆశ్రయించకుండా నేరుగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళాలి..

-వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి

హంసకలం వార్త, మే 09:



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన చిత్ర రచన అనే యువతి శనివారం పాము కాటుకు గురైంది.ఇంటి పరిసరాల్లో పని చేసుకుంటుండగా ఆమెను పాము కరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆమెను మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ సీకి తరలించారు.స్థానిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి బాధితురాలిని వెంటనే పరీక్షించి అత్యవసరంగా యాంటీ స్నేక్ వీనమ్ ఇంజెక్షన్ అందించి ప్రాథమిక చికిత్స చేశారు.ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన తెలిపారు.మెరుగైన వైద్యం,వైద్య పర్యవేక్షణ కోసం ఆమెను జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ...అకాల వర్షాల కారణంగా విషసర్పాలు బయటకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పాము కాటుకు గురైన వెంటనే భయపడకుండా,నాటు వైద్యం ఆశ్రయించకుండా నేరుగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి సకాలంలో వైద్య సహాయం పొందాలని సూచించారు.

# బిజినెస్


## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు.. నెలకు రూ.30 వేల కోట్ల నష్టం..



హంసకలం వార్త, మే 09

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచేందుకు నెలకు సుమారు రూ.30,000 కోట్ల మేర నష్టాన్ని భరిస్తున్నాయి. ఈ విషయాన్ని తాజాగా విడుదలైన నివేదికలు వెల్లడించాయిహోర్ముజ్ జలసంధిని మూసివేయడం వల్ల ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 100 డాలర్లు కూడా దాటేసింది. అయినప్పటికీ దేశీయంగా మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా వినియోగదారులపై వెంటనే భారం పడకుండా ప్రభుత్వ ఆయిల్ సంస్థలే అదనపు ఖర్చును భరిస్తున్నాయి. దీంతో ఆయా సంస్థలకు రోజుకు రూ.700 కోట్ల మేర, నెలకు రూ.30 వేల కోట్ల మేర నష్టం వాటిల్లుతోందట . ముడి చమురు సంక్షభం కారణంగా ప్రపంచంలోని పలు దేశాల్లో చమురు ధరలు భారీగా పెరిగాయి . స్పెయిన్‌లో అత్యధికంగా 34 శాతం మేర పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఇక, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్‌లో 30 శాతం, జర్మనీలో 27 శాతం, బ్రిటన్‌లో 22 శాతం మేర చమురు ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం చమురు ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని పది శాతం మేర తగ్గించింది.

## ఎస్‌బీఐ లాభం రూ.19,684 కోట్లు




**క్యూ4లో 6 శాతం వృద్ధి.. ఒక్కో షేరుకు రూ.17.35 డివిడెండ్**

హంసకలం వార్త, మే 09

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2025–26 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికాని (క్యూ4)కి స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.19,684 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు ఆర్జించిన రూ.18,643 కోట్ల కన్నా ఇది 6 శాతం ఎక్కువ. మార్చి త్రైమాసికంలో బ్యాంకు మొత్తం ఆదాయం రూ.1,43,876 కోట్ల నుంచి రూ.1,40,412 కోట్లకు తగ్గింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు రూ.1,23,098 కోట్ల వడ్డీ ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆర్జించిన వడ్డీ ఆదాయం రూ.1,19,666 కోట్లుగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 1.82 శాతం నుంచి 1.49 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు కూడా 0.47 శాతం నుంచి 0.39 శాతానికి చేరాయి. ఇక కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన క్యూ4లో ఎస్‌బీఐ నికర లాభం రూ.19,600.46 కోట్ల నుంచి రూ.19,648.87 కోట్లకు పెరిగింది. మొత్తం ఆదాయం రూ.1,79,562 కోట్ల నుంచి రూ.1,81,079 కోట్లకు పెరిగింది. కాగా మొత్తం 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను 13 శాతం వృద్ధితో రూ.80,032 కోట్ల స్టాండ్‌ఎలోన్ నికర లాభాన్ని బ్యాంకు ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో లాభం రూ.70,901 కోట్లుగా ఉంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.17.35 డివిడెండ్‌ను బ్యాంకు బోర్డు ప్రకటించింది.

**సవాళ్లు కొనసాగితే ఇబ్బందే..**

పశ్చిమాసియా యుద్ధం వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ 2026–27 ఆర్థిక సంవత్సరానికి తమ రుణ వృద్ధి లక్ష్యం 13–15 శాతంగానే కొనసాగిస్తున్నట్లు ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. అయితే ఈ సవాళ్లు మరో ఆరు నెలల పాటు కొనసాగితే మాత్రం భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం తమ వద్ద రూ.5.5 లక్షల కోట్ల వరకు రుణ ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కార్పొరేట్ రుణగ్రహీతలు జూలై నాటికి తమ మూలధన వ్యయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. యుద్ధ ప్రభావం తీవ్రంగా కాకపోయినా విస్తృతంగా ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కొత్తగా 6,000 నియామకాలు**

ఎస్‌బీఐలో ప్రస్తుతం 2.45 లక్షల మంది ఉద్యోగులు ఉండగా.. కొత్తగా 6,000 మంది వరకు నియమించుకోనున్నట్లు సీఎస్ శెట్టి తెలిపారు. సైబర్ సెక్యూరిటీలో ఎక్కువ నియామకాలుంటాయన్నారు. మైథోస్ సవాళ్లను ఎదుర్కోవడానికి బ్యాంకులు.. ఆర్‌బీఐ, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ఎస్‌బీఐ ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు.

## 2026-27లో రూ.7,500 కోట్ల పెట్టుబడులు




హంసకలం వార్త, మే 09:

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27)లో రూ.7,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు హ్యుండయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎంఐఎల్) ప్రకటించింది. ఈ పెట్టుబడుల్లో 40–50 శాతం మొత్తాలను కొత్త ఉత్పత్తుల అభివృద్ధి కోసం కేటాయించనుండగా మిగిలిన మొత్తాలను చెన్నై, పుణె ప్లాంట్ల సామర్థ్య విస్తరణకు వినియోగించనున్నట్లు సంస్థ ఎండీ, సీఈఓ తరుణ్ గార్గ్ వెల్లడించారు. 2030 నాటికి కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 11.4 లక్షల యూనిట్లకు చేర్చాలని చూస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా దేశీయ ఆటోమొబైల్ మార్కెట్లో మళ్లీ రెండో స్థానాన్ని చేజిక్కించుకోవటం తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాదిలో మార్కెట్లోకి రెండు కొత్త ఎస్‌యూవీలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. వీటిలో ఒకటి ఎలక్ట్రిక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కాగా.. మరొకటి పెట్రోల్/డీజిల్ (ఐసీఈ) ఆధారిత ఎస్‌యూవీగా ఉండనుందన్నారు.

## క్రికెట్‌లో కలకలం..జైస్వాల్, షఫాలీ వర్మలకు నోటీసులు




హంసకలం వార్త, మే 09

భారత క్రికెట్‌లో కలకలం రేగింది. టీమిండియా యువ సంచలనాలు, స్టార్ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలకు జాతీయ యాంటీ–డోపింగ్ ఏజెన్సీ (నాడా) నోటీసులు జారీ చేసింది. డోప్ టెస్టింగ్ కోసం నిర్దేశిత సమయంలో అందుబాటులో లేకపోవడంతో 'వేర్‌అబౌట్స్ ఫెయిల్యూర్' కింద వారిపై ఈ చర్యలు తీసుకుంది. ఈ విషయంపై బీసీసీఐ, ఐసీసీలకు కూడా 'నాడా' సమాచారం అందించింది. నాడా నిబంధనల ప్రకారం 'రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్ (ఆర్‌టీపీ)'లో ఉన్న క్రీడాకారులు తాము డోప్ పరీక్షల కోసం అందుబాటులో ఉండే ప్రదేశం, ఒక గంట సమయం గురించి ముందుగానే సమాచారం ఇవ్వాలి. అయితే, 2025 నవంబర్ 7న డోపింగ్ కంట్రోల్ అధికారులు శాంపిల్ సేకరణకు వెళ్లినప్పుడు షఫాలీ వర్మ తాను పేర్కొన్న ప్రదేశంలో లేరు. అలాగే, 2025 డిసెంబర్ 17న యశస్వి జైస్వాల్ కూడా అందుబాటులో లేనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనల అనంతరం 2026 ఫిబ్రవరిలో 'నాడా' వారి నుంచి వివరణ కోరినప్పటికీ, ఇద్దరు ఆటగాళ్ల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో నాడా దీన్ని అధికారికంగా 'మిస్డ్ టెస్ట్'గా నమోదు చేసింది. ప్రస్తుతం తమ గైర్హాజరుకు సరైన కారణం చెప్పేందుకు ఇద్దరికీ ఏడు రోజుల తుది గడువు ఇచ్చింది. యాంటీ–డోపింగ్ నిబంధనల ప్రకారం 12 నెలల వ్యవధిలో మూడుసార్లు 'వేర్‌అబౌట్స్ ఫెయిల్యూర్స్'కు పాల్పడితే, దానిని తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఒకవేళ నేరం రుజువై, క్రీడాకారులు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోలేకపోతే, రెండేళ్ల వరకు నిషేధానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుతం జైస్వాల్, షఫాలీలకు ఇది మొదటి తప్పిదం అయినప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది.

## స్కాట్లాండ్ జట్టులో చేరిన బాబర్ ఆజం క్లోజ్ ఫ్రెండ్




హంసకలం వార్త, మే 09:

పాకిస్థాన్ స్టార్ బ్యాటర్లలో ఒకరైన బాబర్ ఆజాంకు అత్యంత సన్నిహితుడైన అజహర్ అలీ స్కాట్లాండ్ క్రికెట్ జట్టులో చేరాడు. త్వరలో నేపాల్‌లో జరిగే ఐసీసీ క్రికెట్ వరల్డ్‌కప్ లీగ్–2 టోర్నీ కోసం ఆ జట్టు బ్యాక్‌రూమ్ స్టాఫ్ కన్సల్టెంట్‌గా చేరాడు. ఈ టోర్నీలో స్కాట్లాండ్ , నేపాల్‌తో పాటు అమెరికా పాల్గొంటుంది. ప్రస్తుతం క్రికెట్ వరల్డ్‌కప్ లీగ్–2 పట్టికలో రెండవ స్థానంలో ఉన్న స్కాట్లాండ్, వచ్చే ఏడాది జరిగే ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ గ్లోబల్ క్వాలిఫైయర్‌కు అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు జట్టులో కీలక మార్పులు చేస్తుంది.

ఇక అజహర్ అలీ విషయానికి వస్తే.. ఇతడు పాకిస్థాన్ జట్టుకు కెప్టెన్ గా కూడా వ్యవహరించాడు. 2010–22 మధ్యలో పాక్ తరపున కీలక బ్యాటర్‌గా ఉన్న అలీ.. రిటైర్మెంట్ అనంతరం పాక్ జాతీయ జట్టు సెలెక్టర్‌గా పని చేశాడు. అతడి క్రికెట్ కెరీర్‌లో 97 టెస్టులు, 53 వన్డేలు ఆడి.. దాదాపు 9,000 పరుగులు చేశాడు. ఇందులో ఓ ట్రిపుల్ సెంచరీ సహా 21 సెంచరీలు, 47 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుత పాక్ స్టార్ ప్లేయర్ బాబర్ ఆజంతో అలీకి ప్రత్యేక అనుబంధం ఉంది. 2016లో వెస్టిండీస్‌పై బాబర్ వరుస గా మూడు వన్డే సెంచరీలు సాధించిన సమయ ంలో అలీ జట్టు పాక్ కెప్టెన్‌గా ఉన్నాడు. అలాగే 2017 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన పాక్ జట్టులో వీరిద్దరు కీలక సభ్యులు.

**సీడబ్ల్యూసీఎల్– 2 కోసం స్కాట్లాండ్ జట్టు:**

రిచీ బెరింగ్టన్ (కెప్టెన్), మాథ్యూ క్రాస్, బ్రాడ్లీ కర్రీ, జాస్పర్ డేవిడ్సన్, ఆలివర్ డేవిడ్సన్, మైఖేల్ ఇంగ్లీష్, ఓవెన్ గౌల్డ్, జాక్ జార్విస్, ఓలీ జోన్స్, మైఖేల్ లీస్క్, ఫిన్లే మెక్‌క్రీత్, బ్రాండన్ మెక్‌ముల్లెన్, జార్జ్ మున్సే, సఫ్యాన్ షరీఫ్ మరియు మార్క్ వాట్.

# స్పోర్ట్స్

## కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు వస్తే ఆపడం చాలా కష్టం: రవిచంద్రన్ అశ్విన్




హంసకలం వార్త, మే 09:

ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. లీగ్ దశలో మరో 19 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. కాగా ఇప్పటి వరకు ఒక్క టీమ్ కూడా ప్లే ఆఫ్స్‌కు చేరుకోలేదు. ప్లే ఆఫ్స్ బెర్తుల కోసం జట్లు గట్టిపోటీ నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించే జట్ల గురించి టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడాడు. ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లే ఆఫ్స్ రేసులోకి రావడం కష్టమేనని అభిప్రాయం వ్యక్తం చేశాడు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు 'ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకునేలా కనిపించడం లేదు. కేకేఆర్ కూడా ఈ రేసులో వెనుకబడిపోతుందని అనుకుంటున్నాను. ఒకవేళ కోల్‌కతా అర్హత సాధిస్తే ఆ జట్టును ఆపడం చాలా కష్టం. టోర్నీ ఆరంభంలో వరుస పరాజయాలు చవిచూసిన కేకేఆర్.. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. ఇతర జట్లకు గట్టి పోటీనిస్తోంది. ప్లేయర్లు అద్భుత ప్రదర్శనలు చేయడం వల్లే గతంలో కేకేఆర్ మూడు టైటిళ్లను సాధించింది. లీగ్ దశ ముగిసి సరికి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ టాప్ 2లో నిలుస్తాయని అనుకుంటున్నా. గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్‌లలో ఏవైనా రెండు జట్లు మూడు, నాలుగు స్థానాల్లో ఉంటాయి. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు రావాలంటే మిగిలిన నాలుగు మ్యాచుల్లో మూడు గెలవాలి. లఖ్‌నవూతో జరగనున్న రెండు మ్యాచుల్లో సీఎస్కే విజయం సాధిస్తే కచ్చితంగా ప్లే ఆఫ్స్ చేరుతుంది' అని అశ్విన్ విశ్లేషించాడు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఎస్ఆర్‌హెచ్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. పంజాబ్, ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పదింట్లో నాలుగు గెలిచిన కేకేఆర్ ఏడో స్థానంలో ఉంది. కాగా ఎంఐ, లఖ్‌నవూ ప్లే ఆఫ్స్ ఆశలు దాదాపు గల్లంతు అయినట్లే! ఆ రెండు జట్లు పట్టికలో అట్టడుగు స్థానాల్లో ఉన్నాయి.

## వాస్తవ జీవితం ఆధారంగా తెరకెక్కిన

# రాయవలస



కార్తిక్ జయంతిని హీరోగా పరి చయం చేస్తూ రే సన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'రాయవలస. ఈ చిత్రాన్ని గోపీ కృష్ణ జె నిర్మించగా, మహిళా దర్శకురాలు రాధిక జయంతి దర్శకత్వం వహించారు. 'లవ్ టైడ్ బై ఫేట్‌అనే ట్యాగ్‌లైన్ వస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ ఈవెంటును ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, 'టీజర్ చాలా బాగుంది. కార్తీక్ హీరోగా, వాళ్ల అమ్మ డైరెక్టర్‌గా, వాళ్ల నాన్న ప్రొడ్యూసర్‌గా ఉండడం చాలా క్రేజీగా అనిపించింది. కార్తీక్ చాలా టాలెంటెడ్. యాక్టింగ్, సింగింగ్, ప్రొడక్షన్ ఇలా అన్ని విషయాల్లో తనకు పూర్తి అవగాహన ఉంది. హీరోగా తనకి ఇది పెద్ద స్టెప్ అవ్వాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. 'ఈ సినిమా చాలా ప్రత్యేకంగా ఉంది. కార్తీక్‌ని వాళ్ల తల్లిదండ్రులే ప్రొడ్యూస్ చేస్తూ డైరెక్ట్ చేయడం విశేషం. 11 ఏళ్లుగా వీళ్ల షార్ట్ ఫిలిమ్స్, మ్యూజిక్ వీడియోలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ ఇప్పుడు సినిమాతో వస్తున్నారు. ఇలాంటి క్వాలిటీని నేను గత పదిహేనేళ్లుగా ఏ ఎన్నారైలోనూ చూడలేదు. తప్పకుండా వాళ్లు పడిన కష్టానికి ఫలితం ఉంటుందని నమ్ముతున్నానుఅని కేఎల్ దామోదర్ ప్రసాద్ చెప్పారు. హీరో కార్తీక్ మాట్లాడుతూ,'టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. 'రాయవలస' రియల్ లైఫ్ ఆధారంగా తీసుకున్న స్టోరీ. దానికి అందరూ కనెక్ట్ అవుతారని, ఆదరిస్తారని నమ్ముతున్నాను. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఈ సినిమాకి హార్ట్. ఖచ్చితంగా మీకు నచ్చుతుంది అని అన్నారు.

హీరోయిన్ శ్రీష మాట్లాడుతూ,'ఇది మంచి విలేజ్ డ్రామా. చాలా కొత్త కథతో వస్తోంది. నన్ను ఈ సినిమాలో రాణి పాత్రలో నమ్మి ఈ అవకాశాన్ని ఇచ్చిన రాధికకి ధన్యవాదాలుఅని తెలిపారు. నిర్మాత గోపీకృష్ణ మాట్లాడుతూ,' రేసన్ ప్రొడక్షన్స్‌ను మేము పదేళ్ల క్రితమే మొదలుపెట్టాము. షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్‌లు, ఇండిపెండెంట్ సాంగ్స్ చేశాము. ఫైనల్‌గా ఇప్పుడు థియేటర్ మూవీతో వస్తున్నాము అని అన్నారు. నేను చేసిన 'మాయ' ఫిలింకి యూఎస్‌లో మంచి అప్లాజ్ వచ్చింది. సినిమా తీయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నాం. రాఖీ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ సినిమాతో 'రాయవలస' రాధికగా గుర్తింపు తెచ్చుకుంటానని నమ్మకం ఉంది. మా వారికి కథ నచ్చి ప్రొడ్యూస్ చేద్దామని చాలా ఎంకరేజ్ చేశారు. నా కలని, మా అబ్బాయి కలని నెరవేర్చడానికి మా వారు ఎంతగానో సపోర్ట్ చేశారు. విజువల్స్, మ్యూజిక్ అన్నీ పర్ఫెక్ట్‌గా వచ్చాయి. ఇందులో ఐదు పాటలు ఉన్నాయి. అన్నీ కథకి తగ్గట్టుగానే ఉంటాయి.

# స్టెప్పులు వేయించే లబ్బరు బొమ్మ

భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న చిత్రం 'అనకాపల్లి'. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ట జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కి ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. తాజాగా ఈ సినిమా నుంచి 'లబ్బరు బొమ్మ' అంటూ సాగే ఈ ఐటమ్ సాంగ్ రిలీజ్ అయ్యింది. ఇందులో తారక్ పొన్నప్ప స్టెప్పులు, నందినీ రాయ్ అందాలు ప్రేక్షకుల్ని కట్టి పడేసేలా ఉన్నాయి. రాంబాబు గోశాల సాహిత్యం ఎంతో ఫన్నీగా ఉండటంతో పాటు, దేవ్ జండ్ క్యాచీ ట్యూన్ ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. శ్రీ కృష్ణ, సాహితీ చాగంటి గాత్రం మరింత స్పెషల్ అట్రాక్షన్, యశ్ మాస్టర్ కొరియోగ్రఫీతో ఈ పాట మరింత ప్రత్యేకంగా మారింది అని మేకర్స్ తెలిపారు.



ఇప్పటికే 'అమ్మోరు దిగినాది' అనే పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఇక ఈ 'లబ్బరు బొమ్మ' కూడా చార్ట్ బస్టర్‌గా నిలిచేలా ఉంది. మాస్ ఆడియెన్స్‌కి నచ్చే యాక్షన్ సీక్వెన్స్, యూత్ మెచ్చే లవ్ ట్రాక్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యే ఎమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప, త్రినాధ రావు నక్కిన, ఇంద్రజ అబ్బర్, మహబూబ్ బాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగుల నాయుడు, నందిని రాయ్, సంగీత క్రిష్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాకి సహ నిర్మాత: కండేగుల కుమార్ రాజా, డీఓపీ : మాయా. వి, సంగీతం: దేవ్ జండ్, ఎడిటర్: శ్రీకృష్ణ అట్టలూరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సెత్రామరాజు మల్లెల, సంభాషణలు: ఉదయ్ భాగవతుల, ప్రొడక్షన్ డిజైనర్: రఘు కులకర్ణి.

# 'పవర్ పేటలో' సేనాపతి రవిగా..



విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నేతృత్వంలోని ప్రముఖ బ్యానర్ 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి మరో క్రేజీ ప్రాజెక్ట్ రాబోతుంది. సందీప్ కిషన్ కథానా యకుడిగా నటిస్తుండగా, రచయిత నుంచి దర్శకుడిగా మారిన కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా 'పవర్ పేట చిత్ర నిర్మాతలు ఆకట్టుకునే గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ థియేటర్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షో హంగామాతో హై వోల్టేజ్ మూడ్‌లో ప్రారంభ ̗మవుతుంది. అభిమానుల అరుపు లు, సంబరాల మధ్య హీరో ఎంట్రీ, సిగరెట్ తాగుతూ సింహం గురించి పవర్‌ఫుల్ డైలాగ్ చెప్పడం అలరించింది. ఆ తర్వాత ఆ నేల స్వభావం, దానికి శక్తినిచ్చే మనుషుల గురించి చెబుతూ తన పాత్ర ఇంటెన్స్ చూపించారు. థియేటర్ స్క్రీన్‌పై బాణాసంచా విసిరే సీన్‌తో గ్లింప్స్ మరింత మాస్ ఫీల్‌ను అందించింది. సేనాపతి రవి అనే పాత్ర పేరును రివీల్ చేయడం ద్వారా ఆ క్యారెక్టర్‌లోని డామినేషన్, ఇంటెన్సిటీని సూచించారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది.

# వైవిధ్యమైన సైకలాజికల్ థ్రిల్లర్

వెంకటేష్ మహా దర్శకత్వంలో సత్యదేవ్ హీరోగా నటిస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'రావు బహదూర్'. వెంకటేష్ మహా దర్శకత్వం వహించడమే కాకుండా కథ, ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏంఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. తాజాగా మేకర్స్ ఈ చిత్రాన్ని జూలై 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. లీజ్ డేట్ పోస్టర్‌లో సత్యదేవ్ వయసు పైబడిన రాయల్ లుక్‌లో కనిపించారు. పోస్టర్ మొత్తం సైకలాజికల్ డ్రామాకు తగ్గట్టుగా ఇంటెన్స్ వాతావరణాన్ని చూపించింది. ఈ చిత్రంలో దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాలా పరాశర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, మాస్టర్ కిరణ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి సమర్పణ: మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాతలు: చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్: దినేష్ యాదవ్ బి, డీఓపీ : కార్తీక్ పర్మార్, సంగీతం: స్మరణ్ సాయి, ప్రొడక్షన్ డిజైనర్: రోహన్ సింగ్.



# 'ఐ యామ్ గేమ్- రిలీజ్ డేట్ ఫిక్స్

దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'ఐ యామ్ గేమ్' ప్రస్తుతం ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా మారింది. దక్షిణ భారతదేశంలోని 100కి పైగా లొకేషన్లలో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా దుల్కర్ సల్మాన్ ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాల గురించి మాట్లాడుతూ,' నా కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఇది అత్యంత స్టైలిష్ ఫిల్మ్. సినిమాలో నా పాత్రతో పాటు మొత్తం వరల్డ్‌ని చాలా మోడర్న్, స్టైలిష్‌గా డిజైన్ చేశారు. దర్శకుడు నహాస్ హిదాయత్ ప్రత్యేకంగా తనని ఓ కొత్త స్టైలిష్ అవతార్‌లో చూపించాలని భావించారు. అదే ఈ ప్రాజెక్ట్‌కు హైలెట్ గా మారింది- అని తెలిపారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్‌డీఎక్స్' తర్వాత నహాస్ హిదాయత్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఈ చిత్రం



మలయాళ సినీ పరిశ్రమలో కూడా అత్యంత పెద్ద రిలీజ్‌లలో ఒకటిగా నిలవనుంది. వే ఫారర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. షహబాస్ రషీద్, ఆదర్శ్ సుకుమారన్ కథా రచన అందించారు. 'లోకా' వంటి మెగా బ్లాక్‌బస్టర్ తర్వాత వే ఫారర్ ఫిలిమ్స్ నుంచి వస్తున్న తదుపరి చిత్రం ఇదే. దుల్కర్ 40వ చిత్రంగా తెరకెక్కుతున్న దీన్ని భారీ స్థాయిలో పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449